


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

శుక్రవారం 16-5-2025 పేజీలు : 5


## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-15ః ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని , ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని అన్నారు.

మిగతా 3లో...

# నిద్రావస్థలో నిఘా వ్యవస్థ

## దిష్టిబొమ్మలా సిసి కెమెరాలు

- ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై వరుస ప్రమాదాలు
- నిండు ప్రాణాలు బలవుతున్న పట్టించుకోని అధికారులు
- దర్జాగా చైన్ స్నాచింగ్ చేస్తున్న దొంగలు



జమ్మికుంట, మే15 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. గతం లో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, చైన్ స్నాచింగ్ జరిగినా గంటల్లో కేసు ఛేదించేది..అయితే కొన్ని నెలలుగా పట్టణంలో సీసీ కెమెరాల విభాగం పనిచేయడం లేదు. దీంతో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నేడు అలంకారణ ప్రాయంగా మారి ప్రజాధనం వృధాగా మారిపోయింది. జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వరుసగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు సైతం కోల్పోతున్నప్పటికీ ఈ ప్రమాదాలు ఏ విధంగా జరిగాయో వివరాలు తెలుసుకోవాలన్నా కూడా ప్రత్యక్ష సాక్షులు లేకపోతే ప్రమాదాలకు సంబంధించిన సమాచారం పోలీసులు కనుక్కోలేకపోతున్నారు.. గతంలో పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు విరాళాల ద్వారా సేకరించి సీసీ కెమెరాలు పట్టణంలో ఏర్పాటు చేసినప్పటికీ మళ్ళీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజాధనం నిర్వీర్యం అవుతుంది. నేరాలు, ప్రమాదాలు జరిగితే ఎలా..జమ్మికుంట పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ ద్వారా ఇతర ప్రధాన రహదారుల వెంట నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గతంలో ఏదైనా రోడ్డు ప్రమాదం, చోరీ తదితర ఘటనలు జరిగితే బాధితులు, నిందితుల ఫొటోలు సీసీ పుటేజీల్లో నిక్షిప్తమయ్యేవి. నిందితులను సకాలంలో గుర్తించేందుకు అవి పోలీసులకు ఉపయోగపడేవి. ఇప్పుడు సిసి కెమెరాలు పనిచేయక పోవడంతో నిందితులను సకాలంలో గుర్తించాలంటే పోలీసులకు తలనొప్పిగా మారింది.. పట్టణంలో వివిధ కాలనీలలో ఆరు బయట పెట్టిన ద్విచక్ర వాహనాలు సహితం దొంగతనానికి గురవుతున్నాయి.. పోలీసులు వాటిని గుర్తించలేకపోతున్నారు..

మిగతా 4లో...





## అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి

రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ బ్యూరో, మే 15, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభా వంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మిగతా 3లో...

# నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువ గల అభివృద్ధి పనులు పూర్తి చేశాం

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**కార్పొరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం**

**పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేలా నూతన వాహనాలు పరికరాల కొనుగోలు**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల పై**

**పత్రికా ప్రకటన విడుదల చేసిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే -15: గత సంవత్సర కాలం రామగుండం నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుఎ ారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని , మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబీ లను మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని అన్నారు. 83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్లి వేయడం వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి 20 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్..డి.సి) ద్వారా 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులుపూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హోల్స్ ను మరమ్మతు పనులు పూర్తి చేశామని అన్నారు. గత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ విస్తరించాలి**

**సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో 1500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి కావాలి**

**ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ ఫామ్ సాగు**

**విస్తరణ ఆయిల్ ఫామ్ సాగు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -15: ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని, 750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ శేషు, తదితరులు పాల్గొన్నారు..

# సేవా చేస్తేనే గుర్తింపు వస్తుంది



**జగిత్యాల టౌన్,మే15,(ప్రజాజ్యోతి):** సామాజిక సేవా విభాగంలో కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డును ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో యూనివర్సిటీ అధికారులు అందించగా శుక్రవారం ఉదయం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ని పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు కాయితి శంకర్ కు సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ.

**- ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**

**- నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాము**

**- అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు**



**మల్లాపూర్ మే 15,ప్రజాజ్యోతి:** ఇటీవల మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించడం బాధాకరం అని మండలానికి చెందిన అఖిలభారత మహాసభ మండల యాదవ సభ్యులు అన్నారు. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. వారికి ఆర్థికంగా అండగా ఉంటామని అదేవిధంగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్, కార్యవర్గ సభ్యులు బండారి వెంకటేష్, మండల అధ్యక్షుడు సంగ గంగారాజం, జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి మహేష్, మామిడి తిరుపతి, రాజలింగం, మాదం రాజేందర్, రాజు గణేష్, అంజయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ సెలెక్షన్స్ ప్రారంభించిన కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 15, ప్రజా జ్యోతి:** గ్రామీణ జిల్లా క్రికెటర్లను వెలుగులోకి తెచ్చేందుకు జూన్ నెల మొదటి వారంలో జరిగే అండర్ 25 ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ఎంపిక చేసే క్రమంలో నిర్వహిస్తున్న వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగాం, ములుగు, మహబూబాద్ 6 జిల్లాల మధ్య జరిగే ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక సందర్భంగా కరుణాపురం లోని వంగపల్లి క్రికెట్ మైదానంలో రెండు రోజులపాటు జరుగుతున్న క్రికెట్ సెలెక్షన్స్ ను గురువారం రోజు ప్రారంబించి క్రీడాకారులను పరిచయం చేసుకొని, అందరి అభినందనలు తెలిపారు. ఈ ఎంపికలకి సెలెక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వ్యవహరించగా, సెలెక్టర్ కమిటీ మెంబెర్స్ అఫ్జల్ , పవన్, జిల్లా సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, ఉపాధ్యక్షుడు తోట రాము, కుమార్, కోచ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చొప్పదండి, మే 15(ప్రజా జ్యోతి):



హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద గురువారం నిర్వహించిన మత్స్యకారుల మహా ధర్నాలో కరీంనగర్ జిల్లా మత్స్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సహజంగా మరణించిన మత్స్య కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షుడు నూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి గణేష్, కార్యదర్శి పిట్టల సంపత్, పప్పు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో చనిపోయిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్,మే15, (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన కారం నరసయ్య మలేషియాలో మరణించగా వారి కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు విషయాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే మలేషియాలో ఉద్యోగం చేస్తున్న కల్లెడ గ్రామానికి చెందిన ఘాజంగి రంజిత్ తో ఫోన్లో మాట్లాడి మృతదేహం ఇండియాకు తీసుకురావాల్సిన చర్యల గురించి మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీతో మాట్లాడుతానని అదేవిధంగా మలేషియాలో ఉన్న ఇండియన్ ఎంబసి అధికారులకు సమాచారం అందించి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట నాయకులు ముస్కు నారాయణరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



జగిత్యాల టౌన్, మే 15,( ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలో గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ లో అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 8 లక్షల తో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డిఈ నాగేశ్వర్ ఏఈ శరన్ నాయకులు బాలే శంకర్ ఆనంద్ రావు పంబాల రామ్ కుమార్ ముస్కు నారాయణ రెడ్డి డిష్ జగన్ చేట్పల్లి సుధాకర్ కోలగని సత్యం కూతురు రాజేష్ దుమాల రాజ్ కుమార్ బోడ్ల జగదీష్ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-15: ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని , ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని అన్నారు. జనరల్ వార్డ్ ,ఓపి రూము, మాతా శిశు వార్డు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లకు, రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని, లబ్ధిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణం లోని డంపింగ్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు , సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియాజ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-15: పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అన్నారు. భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, తాహసిల్దార్ యాకన్న, డిప్యూటీ తాసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి

**రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, మే 15, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది.గురువారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు




చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన పంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నిద్రా అవస్థలో నిఘా నేత్రాలు

- దిష్టిబొమ్మలా సిసి కెమెరాలు
- ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై వరుస ప్రమాదాలు
- నిండు ప్రాణాలు బలవుతున్న పట్టించుకోని అధికారులు
- దర్జాగా చైన్ స్నాచింగ్ చేస్తున్న దొంగలు

**జమ్మికుంట, మే15 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. గతం లో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, చైన్ స్నాచింగ్ జరిగినా గంటల్లో కేసు ఛేదించేది..అయితే కొన్ని నెలలుగా పట్టణంలో సీసీ కెమెరాల విభాగం పనిచేయడం లేదు. దీంతో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నేడు అలంకారణ ప్రాయంగా మారి ప్రజాధనం వృధాగా మారిపోయింది. జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వరుసగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు సైతం కోల్పోతున్నప్పటికీ ఈ ప్రమాదాలు ఏ విధంగా జరిగాయో వివరాలు తెలుసుకోవాలన్నా కూడా ప్రత్యక్ష సాక్షులు లేకపోతే ప్రమాదాలకు సంబంధించిన సమాచారం పోలీసులు కనుక్కోలేకపోతున్నారు.. గతంలో పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు విరాళాల ద్వారా సేకరించి సీసీ కెమెరాలు పట్టణంలో ఏర్పాటు చేసినప్పటికీ మళ్ళీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజాధనం నిర్వీర్యం అవుతుంది. **నేరాలు, ప్రమాదాలు జరిగితే ఎలా..**జమ్మికుంట పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ ద్వారా ఇతర ప్రధాన రహదారుల వెంట నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గతంలో ఏదైనా రోడ్డు ప్రమాదం, చోరీ తదితర ఘటనలు జరిగితే బాధితులు, నిందితుల ఫొటోలు సీసీ పుటేజీల్లో నిక్షిప్తమయ్యేవి. నిందితులను సకాలంలో గుర్తించేందుకు అవి పోలీసులకు ఉపయోగపడేవి. ఇప్పుడు సిసి కెమెరాలు పనిచేయక పోవడంతో నిందితులను సకాలంలో గుర్తించాలంటే పోలీసులకు తలనొప్పిగా మారింది.. పట్టణంలో వివిధ కాలనీలలో ఆరు బయట పెట్టిన ద్విచక్ర వాహనాలు సహితం దొంగతనానికి గురవుతున్నాయి.. పోలీసులు వాటిని గుర్తించలేకపోతున్నారు.. వృద్ధులు మహిళలు వారసంత కు వచ్చినట్లయితే దొంగలు దానిని ఆసరాగా చేసుకుని సీసీ కెమెరా పనిచేయడం లేదని చైన్ స్నాచింగ్ దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది... రెండు రోజుల క్రితం కొత్తపల్లి లో వృద్ధురాలు మెడలో తులం బంగారం అపహరణ కాగా,ప్రతి మంగళవారం వారసంతలో ఎవరిదో ఒకరిది బంగారం, మొబైల్ ఫోన్స్ దొంగిలిస్తున్నప్పటికీ వాటిని అదుపు చేసే ప్రక్రియ అధికారులు చేయలేకపోతున్నారు.. బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టుకోవడానికి ఎలాంటి సీసీ ఫుటేజ్లు లేక రోజులు గడుస్తున్నాయి కేసులు పెరుగుతున్నాయి కానీ వాటి పరిష్కారం దొరకడం లేదని బాధితులు లబోదిబోమని భాదుకుంటున్నారు.



**రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై వరుస ప్రమాదాలు :ఏ**
జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై అధిక వేగంతో వాహనాలను ఓవర్ చెక్ చేస్తూ ప్రమాదాలు సంభవించి ప్రాణాలు గాలిలో కలుస్తున్నప్పటికీ ఏ విధంగా ప్రమాదం సంభవించిందో తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు అధికారులు న్యాయం చేయలేకపోతున్నారు.. జమ్మికుంట ఫ్లైఓవర్ నిర్మించిన నాటి నుంచి నేటి వరకు వందలాది ప్రమాదాలు సంభవించిన అందులో కొంతమంది అక్కడికక్కడే మృతి చెందిన సంఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు సీసీ కెమెరా పర్యవేక్షణ లేక ప్రమాదాలు జరిగిన తీరుని పరిశీలించలేకపోతున్నారు. గత ఏప్రిల్ నెలలో డీసీఎం వ్యాన్ కింద పడి స్కూటీపై వచ్చే వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగినప్పటికీ ప్రమాదానికి గల కారణాలను పకడ్బందీగా పోలీసులు తెలుసుకోలేకపోయారు.. బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో తాండ్ర ప్రణీత్ అనే వ్యక్తి తన వ్యక్తిగత పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో జమ్మికుంట ఫ్లైఓవర్ నుండి గాంధీ చౌరస్తా వైపు వెళ్తుంటే ఎదురుగా మృతి తెలియని ట్రాలీ ఢీకొని ప్రణీత్ కు తీవ్ర గాయాలు కాగా 108 కాల్ చేస్తే సమయానికి అందుబాటులో లేకపోయేసరికి ప్రైవేటు వాహనంలో హాస్పటల్ కి తీసుకెళ్లగా అతని పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వరంగల్ కి పంపించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రమాదానికి కారణం అయిన ట్రాలీని పోలీసులు ఇప్పటివరకు పట్టుకోలేక పోయారు. ఇలాంటి సంఘటనలు ఎన్ని పునరావృతమైనప్పటికీ నిఘా వ్యవస్థ లేనట్లయితే ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని చెప్పే పోలీసు అధికారులు ఇప్పటికైనా స్పందించి సీసీ కెమెరాలను మరమ్మతులు చేపించి పనిచేయని ప్రదేశాలలో నూతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సుందరగిరిలో ఘనంగా శకటోత్సవ వేడుకలు

**16న ఉదయం నుండి రథోత్సవం..**

**సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించిన పోలీసులు**



**చిగురుమామిడి మే 15(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శకటోత్సవం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడ్లబండ్లను,ట్రాక్టర్లను,ద్విచక్ర వాహనాలతోపాటు భక్తులు తమ వాహనాలను పూల మాలలతో అందంగా అలంకరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ పలు ప్రదక్షిణలు చేశారు. ఈనెల 16న శుక్రవారం ఉదయం 4గంటల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని అర్చకులు శేషం నరసింహచార్యులు తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు.రథోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఆలయం వద్ద వాహనాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద ట్రాఫిక్ తో భక్తులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్, ట్రైని ఎస్సై జగదీశ్వర్ తమ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు నిధుల కోసం రిలే నిరాహారదీక్ష చేస్తాం

**జమ్మికుంట, మే15( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు లబ్ధిదారులకు రావలసిన రెండో విడత నిధుల మంజూరు త్వరితగతిన చేయాలని ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్యకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని లేనియెడల ఈనెల 20 నుండి ప్రభుత్వ కార్యాలయాల ముందు దళిత బంధు సాధన సమితి ఎమ్మార్పీఎస్ సభ్యులు కలిసి రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీ పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-15:**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హోమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ



**చొప్పదండి, మే 15(ప్రజా జ్యోతి):**
చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయంలోని ఆలయ ఆవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు. రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల తిరుపతి 51 గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ దాతకు ఆశీర్వచనాలు అందజేశారు.

## ముందస్తుగా ఇసుక అక్రమ రవాణా దారుల బైండోవర్

### రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,మే 15 ,ప్రజాజ్యోతి:**తొమ్మిది మంది ఇసుక అక్రమ రవాణా దారులను ముందస్తుగా కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ రాజేష్ ముందు గురువారం బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రూరల్ ఏసిపిశుభంనగరలేఆదేశానుసారం



నగునూర్,వల్లంపహాడ్,బొమ్మకల్,కరీంనగర్ తదితర ఏరియా లోని ఇసుక అక్రమ రవాణా దారులతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు,ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్,క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని గ్రామస్థులు,గతంలో కేసులు నమోదైన యజమానులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,మే 15 ,ప్రజాజ్యోతి:**తీగలగుట్టపల్లికి చెందిన చట్టు కనకరాజు (50) అనే వ్యక్తి గురువారం ఇంట్లో తాగిన మైకంలో చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య భారతి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చట్టు కనకరాజు తీగలగుట్టపల్లి నివాసం ఉంటూ జీవనోపాధి గురించి విదేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూ%శీ%టాడు.గత ఆరు నెలల క్రితం చివరిసారిగా వేరే దేశం నుండి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిసై రోజు త్రాగి వస్తూ భార్య, పిల్లలతో గొడవపడుతూ ఉండేవాడు.గురువారం సాయంత్రం మద్యం త్రాగి వచ్చి ఇంట్లో వాళ్ళతో గొడవపడి రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,



## జగ్గారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

**ఇల్లందకుంట,మే15( ప్రజాజ్యోతి ):**




మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లందకుంట మండల బిజెపి నాయకులు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని పట్టుకొని నీ కులం ఏంటని అడిగి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి జగ్గారెడ్డి ప్రయత్నించారని మండిపడ్డారు.. ఆ భాష కానీ ఆ విధానం కాని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకుల విలువలు పోతున్నాయని అన్నారు.. ఇలాంటి సంస్కారం లేని నాయకులను సస్పెండ్ చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, ఎండి షఫీ ఖాన్,శీలం శ్రీనివాస్,కందాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు,మట్ట పవన్ రెడ్డి, బక్కతట్ల రాజయ్య,ఉప్పు దుర్గన్న,మట్ట బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో మనుగడ కోసమే ఈటల అనుచిత వ్యాఖ్యలు

**జమ్మికుంట,మే15 ( ప్రజాజ్యోతి ):**
మల్కాజిగిరి ఎంపీ హుజురాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిజెపిలో తన మనుగడను కాపాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బిజెపిలో మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సజ్జు అన్నారు.. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఈటల రాజేందర్ వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గం లో గడిచిన 20 ఏళ్లలో ఎంత అభివృద్ధి చేశారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని, టిఆర్ఎస్ పార్టీ నుండి కేసీఆర్ ఎందుకు బయటికి పంపించాడో కూడా ప్రజలు గమనించారని ఎద్దేవా చేశారు.. ఈటల వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని ఎక్కడికక్కడ అడ్డుకుంటారని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, ఎస్టీ



సెల్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, జమ్మికుంట పట్టణ 15వ వార్డ్ అధ్యక్షుడు మైసూర్ సురేష్ , యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల మహేష్, పాతకాల ప్రవీణ్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమత గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), మే 15 :**
పెద్దపల్లి జిల్లా రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయాన్ని శుక్రవారం నాడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్ - ప్రమీల దంపతులు సమాజ సేవలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కనుగొనంగా అందరూ జ్ఞానవంతులు కావాలన్న తలంపుతో సమతా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి జ్ఞానం పెంపొందించే విధంగా ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. గ్రంథాలయానికి కావలసిన పుస్తకాలతోపాటు అవసరమైన సామాగ్రిని మక్కాన్సింగ్ సేవా సమితి ద్వారా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు



నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు గూడూరు లవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, యూత్ అధ్యక్షులు ముచ్చకుర్తి రమేష్, జూల అవినాష్ ,ఆర్పి దాసరి స్వప్న, దెబ్బట హేమలత, లంక రాజేశ్వరి, ఆర్ లక్ష్మి, మరియమ్మ, జయ, భవాని,అనురాధ, ఈదునూరి ప్రమీల, షకీన తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ‘ఆవాస’ పూర్వ విద్యార్థి

### కృష్ణ మోహన్‌రాజుకు సర్కారీ కొలువు



**జమ్మికుంట,మే15 ( ప్రజాజ్యోతి ):**
పేదరికం శాపం కాదని సాధించాలనే పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ అనుకున్నది సాధించగలరని మాటల్లో కాకుండా చేతల్లో చేసి నిరూపించాడు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం కేశవపురం పూర్వ విద్యార్థి సింగ కృష్ణ మోహన్ రాజు. సర్కారీ కొలువు సాధించాలనే సంకల్పంతో అకుంఠిత దీక్షతో పోటీ పరీక్షలకు సన్నద్ధమై.. ఎన్నో ఒడిదుడికులు ఎదుర్కొని.. ప్రైవేటు టీచర్‌గా కొన్ని రోజులు పని చేశారు. టీజీపీఎస్సీ ఇటీవల రిలీజ్ చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కృష్ణ మోహన్ రాజుకు.. చిన్న నాటి నుంచి పుస్తకాలంటే అమితమైన ఆసక్తి. ముఖ్యంగా మహనీయులు, గొప్ప వారి జీవిత చరిత్రలను ఇంట్రెస్ట్‌గా చదువుతుంటారు. ఈ క్రమంలోనే వారి నుంచి స్ఫూర్తి పొంది పోటీ పరీక్షలకు అకుంఠిత దీక్షతో సన్నద్ధమై.. సత్తా చాటారు. ప్రైవేటుగా అధ్యాపకుడిగా పని చేస్తూనే..ప్రభుత్వ కొలువు సాధించాలనే తపనతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు.

**గ్రేడ్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా కొలువు:**సర్కారీ నౌకరీ అనేది ప్రతి ఒక్కరి కలల కొలువు కాగా, అందుకు చాలా శ్రమించాలనేది నిర్వివాదాంశం. పోటీలో నిలబడి తట్టుకుని విజయం సాధించాలనే చాలా అంటే చాలా కష్టపడి, ఇష్టపడి, ఎక్కడా నిరాశ, నిస్పృహలకు తట్టుకుని ఆశావాద దృక్పథంతో చదువుపైన దృష్టి సారించాలి. ఆ మేరకు కృష్ణ మోహన్ రాజు.. ఎంతో దీక్షతో చదివి.. చదువుకున్న విషయాలను సంపూర్ణంగా అవగాహన చేసుకున్నారని చెప్పొచ్చు. ఇటీవల రిలీజ్ చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల ఫలితాల్లో కృష్ణ మోహన్ రాజు 300 మార్కులకు 189.40 మార్కులు సెక్యూర్ చేసి సర్కారీ కొలువు సాధించడం విశేషం. పరకాల పట్టణంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా బాధ్యతలను చేపట్టి సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు... హాస్టల్స్‌లో వసతుల కల్పనతో పాటు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారపదార్థాలు స్టూడెంట్స్‌కు అందేలా నా పరిధి మేరకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని అన్నారు.